# తెలివైన కుక్క

మద్దులవారి రామకృష్ణ

సత్యం మాయింటి ప్రక్క అబ్బాయి. వారికి ఒక పెద్దమేడ ఉంది. ఆమేడముందు మంచి పూల తోట. ఆతోటలో బలేరకరకాల గులాబీలు, మందారాలు, చామంతులు, ఇంకాఎన్నో పూలచెట్లు రంగు రంగు పూలతో కన్నుల పండుగ చేస్తున్నవి. గుమ్మని కమ్మని వాసనలను ఆపూలు విరజిమ్ముతున్నవి. చూస్తే ఆపూల తోట చూడాలి. లోనికి పోదామంటే గేట్‌లో ఒక కావలికుక్క. ఎవరినైనా కను మూయవచ్చును గాని దానిని మరపించటం మన వశముగాదు. ఇజ్జా, ఇజ్దా, యని మాలిమి చేసుకుంటే తప్ప లేకుంటే పైబడిపీకి పాకాన పెడుతుంది. అక్కడికీసత్యం ఆడుకోను రమ్మని నన్ను పిలుచుక వెళుతూ ఉండేవాడు. ఎల్లప్పుడు అక్కడేవుండి ఆపూలతోట చూస్తూ మంచి వాసనను హాయిగా పీలుస్తూ వుండాలనిపించేది.

వేసవి శెలవులుయిచ్చారు. చెల్లో, బొల్లో మంటూ ఆడుతూ, పాడుతూ, దినమొక నిముషముగా గడుపుతున్నారు పిల్లలు. ఎందుకో యేమో ఆయేడు దొంగల హడావుడి జాస్తిగావుంది. అందరు రాత్రిళ్లు నిద్రపోక ఊరు కావలి కాస్తున్నారు. సత్యం నాన్న దొంగల కావలికి ఒక చురుకైన కుక్కను పెంచుతూ వున్నారు. దాని రంగు నిగనిగలాడే నలుపు. ప్రొద్దు కూకిందంటేసరి, చిటుక్కుమన్నా బౌంబౌం అని కుక్క మొరుగుతుంది. దానికి మాంసము, పాలు, మంచితిండి పెట్టేవారు. అది తిని బలేబాగా బలిసింది కుక్క. ఆసరదాలోపడి సత్యము చదువు మానివేసి, పొద్దస్తమానము దానితో ఆడుతూ కూర్చొనేవాడు. దానికి



తీవ్రాలోచన

ఫోటో: కె. ఎస్. ఆర్. ఆంజనేయులు, గుంటూరు.

సర్కస్‌ఫీట్లు నేర్పేవాడు. తళ తళ లాడే పటకా గొలుసు కొన్నాడు. మెడలో గొలుసుకట్టి నంబరాలు పడుతూ షికారుకు తీసుకపోయే వాడు. స్నేహితులకు, కుక్కను చూపి, హుషారుగా చంకలు కొడుతూ వుండేవాడు. ఎఱ్ఱసబ్బు వేసి రుద్ది చలిపుడుతుందని గోరు వెచ్చని వేడినీళ్లు పోసేవాడు. కుక్క వళ్లు ఎక్కడ వత్తుకపోతుందోనని పడుకోను మంచి మఖమల్ బూరుగుదూది పరుపుకుట్టించాడు. కుక్కతోటే వాడికి కైలాసము. అదుంటే వాడికి యింకేమి పట్టదు.

సత్యము ఒకనాడు నీలి బుష్ కోటు, పంజాబీ పైజామా, కాన్పూరుచెప్పులు వేసుకొని ముస్తాబై పక్కపేటలో నున్న సీత అక్కగారింటికి చూడ వెళ్ళాడు. కుక్క విశ్వాసముతో, తోకఆడిస్తూ వెంటవెళ్ళింది. తమ్ముడు సత్యం రాగానే ఎంతో గారాబంతో, తినమని ఒకబూరె సీత యిచ్చింది. "పంచవన్నెల గులాబి పువ్వులు పూసిందా"? కర్రిఆవు యీనిందా? జున్నుపాలు తెచ్చావా? అమ్మ జిగినిగొలుసు వీరాచారి చేసి యిచ్చాడా?" అని ఇంటిసంగతు లన్నీ అడిగింది. వెంట వచ్చిన కుక్కను వసారాలో పెద్ద బల్ల క్రింద పడుకొని దిగులూ,విచారము లేకుండా నిద్రపోయింది. సందెవేళ కావస్తున్నది. నల్లమబ్బులుముసురు కొస్తున్నవి. వానవస్తుందని గబగబా బయలుదేరి యింటికి తిరిగివచ్చాడు సత్యము. ఆ హడావుడిలో కుక్క సంగతే మరచిపోయాడు.



బొమ్మకు ముద్దు

ఫోటో: ఎస్. కామేశ్వరరావు.

ఇంటికివచ్చి అన్నము తిన బోయేముందు కుక్కసంగతి గుర్తు వచ్చింది సత్యానికి. పేటలో అక్కగారింటివద్దనే కుక్క వుండి పోయిందని ఎంతో అనుకొన్నాడు. అయినా పరవాలేదులే చీకటిలో దానికోసమై పోకపోతే మానితే అని బద్ధకించినాడు.

ఇంతలో గాలిజోరుగా వీచింది. దుమ్ము ఆకాశమంతా అలుముకొంది. చిటపట చినుకులు టపటప రాలినయి. ఆ తరువాత వానజోరు అయింది. కుండపోతగా వానకురిసి వెలసింది. ప్రొద్దు పోతుందని సీత తలుపు వేయబోయింది. కుక్క చెవులు టపటప కొట్టుకొంటూబయటకు పరుగెత్తింది. చీకటిలో తడుముకుంటూ కుక్క ఆ యిల్లు చేరింది. కాని ఎప్పటిలాగా హుషారుగా లేదు. సత్యం పిలచినా గబగబా తోకఆడిస్తూ దగ్గరకు పోలేదు.

దసరా పండుగ దగ్గరకు వస్తున్నది. పండుగకు అక్కను తీసుకరావాలని బులబాటంతో సత్యం పేటకు వెళ్ళాడు. కుక్క అతనివెంట మామూలుగా తోక ఆడిస్తూ వెళ్ళింది. ఎప్పటిలాగాకాక

(బొమ్మరిల్లు సీరియల్)

# జూదరి

మూలం: చార్లెస్ డికెన్స్ అనువాదం: కె. రామచంద్రరావు

నెల్, ఆమె తాత ఎంతో హాయిగా జీవిస్తూ ఉంటారు. తాతకి ఎక్కువ ధనం సంపాదించాలని బుద్ధి పుట్టి, చీట్లాటకి దిగుతాడు. అప్పుల పాలవుతాడు. బాకీ పెట్టిన క్విల్ప్ అనేవాడు వాళ్ళ ఇల్లు, దుకాణం స్వాధీనం చేసుకుంటాడు. తను చీట్లాడుతున్న రహస్యం బయట పెట్టి ఉంటాడని తాత తనదగ్గిర పనిచేసే కిట్ పై ఆగ్రహం చెందుతాడు. తాతను అక్కడనుంచి దూరంగా తీసుకుపోతే కాని సుఖం, శాంతి ఉండవని, నెల్ అనుకుంటుంది. నెల్, తాత ఎవరితో చెప్పకుండా లండన్ విడిచి పెడతారు. వారు అలా పోతూండగా ఒక చోట తోలుబొమ్మలాట వాళ్ళిద్దరు తారసిల్లుతారు. వాళ్లు వీళ్ళని చూచి అనుమానపడి పట్టిఇస్తే బహుమతి దొరుకుతుందని అనుకుంటారు. వారి మాటలు రహస్యంగా విన్న నెల్ తాతని తీసుకొని పారిపోతుంది. ఒక ఉపాధ్యాయుడు వారికి ఆతిథ్యమిస్తాడు. అతడెంతో మంచివాడు. అక్కడ ఒక రోజు ఉండి నెల్, తాత మళ్ళీ బయలు దేరుతారు. త్రోవలో వారికి ఒక మైనపుబొమ్మల ప్రదర్శనం యజమానురాలు, జార్లీ, కలుస్తుంది. ఆమెకు నెల్ పైన ఎంతో ప్రేమ కలుగుతుంది. ఇద్దరికీ తనదగ్గిర ఉద్యోగం ఇస్తుంది. నెల్ మంచి పేరు సంపాదిస్తుంది. డబ్బు సంపాదిస్తుంది. ఇలా సుఖంగా ఉంటూ ఉండగా, తాతకి మళ్ళీ చీట్లాట అలవాటు పట్టుకుంటుంది నెల్ సంపాదించిన డబ్బంతా తగలేస్తాడు. నెల్ ఆడవద్దని బ్రతిమాలి చెప్తుంది.

## 4

తాత పగలంతా అలా చింతాక్రాంతుడై ఉన్నాడు. ప్రొద్దు కుంకింది. చీకటి పడుతున్న కొద్దీ అతనికి చీట్లాడాలన్న ఉబలాటం ఎక్కువ కాసాగింది. ఒక్కసారిగా నెల్ వద్దకి వెళ్ళి, ఆమె పర్సులో ఉన్న డబ్బు బలవంతంగా తీసుకొని సత్రానికి బయలుదేరాడు. నెల్ పాపం! కన్నీళ్లు కార్చింది. పగలంతా అతడు మారుతాడన్న ఆశ. రాత్రిళ్లు తాత చెడిపోతున్నాడన్న చింత! ఈ విశాల ప్రపంచంలో తనకు కావలసినవాడు తాత ఒక్కడే. ఇక తన బాధ హృదయం విప్పి ఎవరితో చెప్పుకుంటుంది? మనశ్శాంతి కోసం ఆమె ఒక్కతే సాయంత్రంపూట అలా వెళ్లి తిరిగి వచ్చేది.

ఒకరోజున నెల్ షికారు పోయి తిరిగి వస్తూంది. ఒకచోట విశాలమయిన బయలు ప్రదేశంలో ముగ్గురు మనుష్యులు చిన్నమంట చుట్టూ కూర్చుని ఉన్నారు. నెల్ వాళ్ళని చూసింది. అందులో ఒకడు తన తాత! తక్కినఇద్దరూ వర్షం పడిననాడు సత్రంలో తాతతో చీట్లాట ఆడినవాళ్లు.

అప్పటికే దిగులు పడుతున్న ఆమె పసిహృదయం ఈ జూదగాళ్ళ రహస్య సమావేశం చూసి మరింత క్రుంగిపోయింది. అడుగులో అడుగు వేసుకుంటూ నిశ్శబ్దంగా వెళ్ళి ఆమె వారిని సమీపించి, రహస్యంగా వారి మాటలు ఆలకించింది: అందులో ఒకడు నెల్ తాతని అడుగుతున్నాడు.

"అయితే జార్లీకి చాలా డబ్బు ఉన్నదన్న మాట."

"ఔను ఉన్నది."

"ఆమెకు తెలియకుండా దొంగతనం చెయ్యగలవా మరి?"

"ఓ! చెయ్యగలను."

ఈ సంభాషణ అంతా వినేసరికి నెల్ రక్తం గడ్డకట్టిపోయింది. శరీరం చల్లబడిపోయింది. తిరిగి సంభాషణ ప్రారంభమైంది.

## తెలివైన కుక్క

ఈసారి సత్యం చెప్పులు గట్టిగా నోటకరచుకొని వసారాలో బల్ల క్రింద పడుకొని గుఱ్ఱుపెట్టి, నిద్రపోయింది. ఈమారు సత్యం కుక్క సంగతి మరచిపోలేదు. ఇంటికి పోబోయేముందు కుక్క కోసము యిల్లంతా గాలిస్తున్నాడు. ఇంటిచుట్టూ దానికోసము వెతికాడు. అదిఅంతా చూచి సీత పకపకా నవ్వింది. తమ్ముణ్ణి తీసుకెళ్లి క్రింద నిద్రపోతున్న కుక్కను చూపి, "చూడరా, సత్యము! నీకుక్క బలే తెలివైనదిరా! తమాషా చేసింది. బల్లక్రింద దాక్కుంది. నీవు దానిని లేపకుండా మరచిపోతావేమోనని ముందుగా నేజాగ్రత్తపడింది. నీ చెప్పులు దొంగలు ఎత్తుకొని పోకుండా భద్రంగా కాపలి కాస్తున్నది. ఇప్పుడు ఆకుక్కను లేపకుండ నీవు చెప్పులు తొడుక్కొనలేవు గదా!" ★